

# మాయమైన మలుపు

—రాణీ శివశంకర్

జాన్ పరిచయమై రెండు సంవత్సరాలైనా నిజంగా పరిచయమైంది మొన్న జనవరి 28న. జారవేసిన తలుపులు తెరిచి లోపలికి అడుగుపెట్టాము. లోపలి వాతావరణం చాలా గంభీరంగా వుంది. నా రాకని ఎవరూ గుర్తించినట్లే లేదు.

—"ఎంత కాలం వాయిదా వేస్తావ్"

"నా కిష్టం లేదు"

"ఆ అమ్మాయి యిష్టం లేకపోతే మరో అమ్మాయిని"

"నేను ఒక నిర్ణయానికి రాలేదు. నన్ను ప్రశాంతంగా విడిచిపెట్టండి"

వెళ్లిపోదామనుకుంటుండగా జాన్ నన్ను గుర్తించాడు. "ఏదో సీరియస్‌గా మాట్లాడుతున్నా రనుకుంటా. మళ్ళీ కలుస్తా" అన్నాను.

"పర్వాలేదు నువ్వు కూర్చో" అని కుర్చీ చూపించాడు.

"నువ్వైనా చెప్పు. ఇంతకాలం ఉద్యోగం లేదని పెళ్లి వాయిదా వేశాడు, ఇప్పుడేం తెగులు" అన్నాడు జాన్ తండ్రి నాతో.

"నేను పెళ్లి చేసుకోను"

"ఎందుకని"

"అది చెప్పలేను. ఇష్టం లేదంతే"

"నీ యిష్టాయిష్టాలతో సంబంధం లేదు. రోగాలూ ముసలితనం అన్నీ తరుముకొస్తాయి. అప్పుడు మా... వాళ్లవుతుంటారు! తోడు లేకుండా బతకడం కష్ట...

జాన్ బయటికి వచ్చాక నాతో అన్నాడు.

"వాళ్లు భయంతో పెళ్లి చేసుకున్నా... భయంతోనే పిల్లల్ని కన్నారు. భయం తప్ప మరే... లేదు వాళ్లలో. ఆ క్షుద్ర జీవులు మన జీవితా... శాసించాలనుకుంటారు. అర్థం వుందా! వాళ్లే... చెప్పినా వెయ్యను. పారిపోయిన కూడా వాళ్ళ పంపో... మంచివయ్యే పిల్లేదు".

అలా పరిచయమయ్యాడు జాన్. వాడికీ నాకు... ఒకే వూళ్లో ఉద్యోగం. ఒకే గదిలో బస. నన్నూ పె... చేసుకోమని మా యింట్లో వాళ్ళు ఒకటే ... నాలుగైదు సంవత్సరాల క్రితమైతే బెంచి ఏవర్ను... డిగ్రీలిచ్చి తప్ప మరొకర్ని వరించవని తాళి... వేస్తేవాళ్లు. ఇప్పుడెవర్ని చేసుకోవాలి? ఎందు... చేసుకోవాలి? అన్నీ ప్రశ్నలే.

జాన్ బూట్లు టకటకలాడిస్తూ ఆలోచనల్లోంచి బయటికి వచ్చాము, రోజు లాగే దాబా మీదికి చేరాం. కనుచూపుమేర పరచుకున్న రోడ్లు నిర్మానుష్యం. ఒక అపరిచితుడు ఒంటరిగా మలుపుతిరిగాడు. ఒక కుక్క ఏం చేయాలో తోచనట్లు తోకని, చెవులు విదిలించి మౌనం వహించింది. మసక వెన్నెల. జాన్ మెట్లెక్కుతున్నాడు. కుర్చీలో వదులుగా వెనక్కి వాలి ఆకాశంలోకి చూస్తూ "ప్రేమ అనేది ఒకటి వుంటే ఎంత బాగుండును" అని మూలిగాను.

"అంటే" వెంటనే జాన్ ప్రశ్న.

"అదే ప్రేమ..."

"ఏదైనా మాట్లాడే ముందు ఒకసారి ఆలోచించడం మంచిది" ఈసారి వాడి గొంతు కఠినంగా ధ్వనించింది. ఆ మాటలకి నా మనస్సెక్కడికెక్కడికో పోయింది. ప్రేమ కోసం ఊరూ వాడా, ఇల్లూ బజార్లూ గాలించింది. రైలు పట్టాల పక్క తెగిపడిన తల, స్టౌ ప్రమాదం, అర్ధరాత్రి బేరాలు, పొగ ముసుగులో అమ్మ, వెళ్ళిళ్ళ బలాత్కారాలు, బలవంతపు గర్భస్రావాలూ కులాలూ మతాలూ వేల వేల ముడిగుండాల నది! ఇంతకీ ఏది ప్రేమ, ఎక్కడ?

కొన్ని రోజుల క్రితం కిటికీలో పిచ్చుకలా జ్ఞాపకం వచ్చి వాలింది. చిరునవ్వే జ్ఞాపకం. "ఎందుకో మరీ అంత హుషారు" అని జాన్ అడిగాడు కూడా. గదిలో కూర్చుంటానా, ఆకాశంలో తేలిపోతున్నట్లు వుంటుంది. కాని జాన్ బూట్ల టకటకలకి నక్షత్రాలే చెదిరిపోతాయి.

ఎందుకో నా ప్రయాణ రహస్యాన్ని వాడికి చెప్పదలుచుకోలేదు. ఎందుకు చెప్పలేనో కారణం వెతకడానికి కూడా సాహసించలేదు. కాని రాత్రి బ్యాగ్ సర్దుతుండగా వచ్చి 'ఎక్కడికి పోతున్నావ్?' అని అడగడంతో ఫలానా వూరని చెప్పేశాను. "ఎందుకు, ఎవరికోసం' అని అడగాలని ఆశించాను. కాని వాడు మౌనంగా వుండిపోయాడు. చాలాసార్లు జాన్ మౌనం ఆందోళన కలిగిస్తుంటుంది.

రోజూ లాగే దాబా మీదికి చేరాం. వాడి నుంచి నన్ను దాచుకోవడం కష్టంగా వుంది. నిజానికి వాడిలో ఏదో భయంకరమైన ఆకర్షణ వుంది.

'స్నేహితురాలిని కలవడం కోసం వెళ్తున్నా'నని చెప్పాను.

'స్నేహితురాలు అంటే?' జాన్ ప్రశ్నకు నాకు చిర్రెత్తుకొచ్చింది.

"నన్ను ప్రశ్నలతో చంపకు. పక్కవాళ్లే అర్థం చేసుకోవడం నేర్చుకో"

"నిజానికి నేనెవర్నీ ఇబ్బంది పెట్టడానికి ప్రశ్న అడగను. నా బుర్రే వింత ప్రశ్నలే. నేనేం చెయ్యను? నన్ను కంట్రోల్ చేసుకుంటూనే వున్నా" అన్నాడు జాన్.

"రెండు సంవత్సరాల క్రితం ఒక మిత్రుడి ఇంటికి వెళ్లినప్పుడు వాడు నాకు తన చెల్లెల్ని పరిచయం చేశాడు. ఆ ఇంట్లో వున్న ఒక్క రోజులోనే ఆమె నాకు ఆత్మీయురాలైంది. నిజానికి ఆమె ఎక్కువగా మాట్లాడేది కాదు. కానీ నిర్మలమైన ఆమె చిరునవ్వు యిప్పటికీ నాలో మినుకుమినుకుమంటూనే వుంది. నేను తిరిగివస్తూ వెనక్కి తిరిగిచూశా, ఆమె గుమ్మంలో చిరునవ్వుతూ నిలబడి వుంది. వెన్నెల్లో ఆమె చిరునవ్వు పరంతా పరుచుకుంది. ఆ ఒక్క క్షణం నిన్నటికీ బతికిస్తోంది. మళ్లీ ఆ క్షణం కోసం..."

జాన్ ముఖం మరింత గంభీరంగా తయారైంది. నిమిషం మౌనం తరువాత అన్నాడు "నా అనుభవం ఒకటి గుర్తొస్తోంది– మా కుటుంబం ఆ రోజుల్లో ఒక పల్లెటూర్లో వుండేది. నేనింకా బడిలో చదువుతున్నా. అప్పుడు అరుణ నేనూ ఒక జట్టు. మామిడికాయలు రాళ్ళతో కొట్టి మూట కట్టుకుని ఒకటే పరుగు. పంటకాలువల్లో కాళ్ళుంచి కబుర్లు, బడికి వెంగవాయాలు, కాలువతో కేరింతలు, పరుగులు, ఆటలు, దాగుడుమూతలు, ఉవ్వెత్తున ఎగిసే బాల్యం అది. అరుణ ఒక సెంటీమెంటు. మేం ఆ వూరు విడిచి ఎప్పుడో వచ్చేశాం. కాని అరుణ స్మృతి చెరిగిపోలేదు. పంట కాలువని గెంతుతున్న అరుణ, ఉత్సాహంతో ఉరకలు వేసే అరుణ, ఒక స్మృతిగా మిగిలిపోయింది.

జీవితం వాడికొట్టిన దెబ్బలకి ఆ చిరునవ్వుల సీతాకోకచిలుకలు ఎగిరిపోయాయి. కాంపిటీషన్ సక్సెస్, జి.కె. పుస్తకాలూ, అప్లికేషన్లూ డబికే ఉరకలూ, పరుగులూ.

ఎన్నో సంవత్సరాల తరువాత ఆ జ్ఞాపకం కోసం రెక్కలు కట్టుకుని వెళ్లా. ఆ వూరే మారిపోయింది. దారి పొడవునా పరుచుకున్న పల్లెని విడలు. శిథిలావస్థలో మొండి గోడలుగా మిగిలిన పూరిళ్ళు వాటిలో సగం ధ్వంసమైన ఇల్లు. అదే అరుణ ఇల్లుట. అప్పటి అరుణకీ, ఇప్పటి అరుణకీ పోలికే లేదు. కళ్ళలో ఆ చలాకీతనం లేదు. చిరునవ్వులో ఆ జీవం లేదు. ఎలా సంభాషణ ప్రారంభించాలో తెలియడం లేదు.

"ఎలా వున్నావు?"

"ఇలాగే"

"అక్కడ ప్రమాదమా?"

"కాదు. ఏన్నికల ప్రమాదం"

పిల్లవాడికి కొంగుచాటున పాలిస్తూ 'పెళ్ళైందా' అని అడిగింది. లేదన్నాను.

'మరి ఇంకెప్పుడు చేసుకుంటావు?'

'మీరందరూ చేసుకుని ఏం భాగుపడ్డారు?!'

'నువ్వు పెళ్ళే, నాపూ తప్పుపడదా?' అంది నిష్ఠురంగా నవ్వుతూ.

ఆ చెదిరిన కల కెదురుగా ఎక్కువసేపు నిలవలేక వచ్చేస్తుండగా బియ్యం కోసం డబ్బు అడిగింది, అతి హీనమైన కంఠస్వరంతో.

జాన్ ఏడుస్తున్నాడు. జాన్‌కి కన్నీళ్ళు! బూట్ల చప్పుడుతోనే అన్నిటినీ చెదరగొట్టే జాన్‌కి!

జాన్ స్మృతులు నన్ను వాటికి ఆ వూరు వెళ్లనీలేదు.

## ఉగాది రాగము

ఆకుపాటు పొందిన
వసంతగానముల్ కమనీయ పల్లవ
శ్రీక మూర్తి మరందరస శీకర
చేత నమ్మ పకాశికా
నేత్ర అలాంత్రైన తరం,
నెయ్యము తియ్యపు మాత్సవత్సర
లోకములోన మా తెలుగు
లోకములకే పులకించి పాడవే

తీయని చేదు నీ పకపు
తీరు, విశ్వ కవ్యాకీతం
వ్యాయం పాలు, కోమల
రసాలికీలాయు సంబవల్లవ
శ్రీయుత తోరణమ్ములను
చిత్రము హత్తివిదేమి చిత్రరం
బోయినవించుమా తెలుగు
ముంగిలులందు ఉగాది వేడుకల్

యువత చెందమునకు ఉత్తేజమలరించు
నెప్పుడనముతోడ మువ్వటించి
మనత కావ్యమమ్ము నేవు నవ్వడముతో
బంధనమ్ము నెరవు పండుగ యిది

మోయగా పలుకుము కోయిల గొంతుక
మహిత జాతీయ సమైక్య గీతి
నాలించవలె మల్లికా మనుకులము
సాటిన్య సౌహార్ద సౌరభమ్ము
తులకించవలె మందమందమారుతమ్ముగా
శాంతి ప్రసన్న పల్లవము
తవరింపవలయు మధ్యాహ్న తపనము
దేశాభ్యుదయదీప్తి దివ్యదీప్తి

మ్రోతలద్దమై సాగు ఈ చైత్ర రథము
నవ వికాసిత మీమమంత ప్రవృత్తి
శ్రేయమై, ధ్యేయమై ఈ యుగాది
మానవ ప్రబోధ స్ఫూర్తి మంచుగాక!

—వేముగంటి నరసింహాచార్యులు